స్వచ్ఛత వైపు అడుగు వేద్దాం : జడ్పీ సీఈవో

పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ సీఈవో చంద్రశేఖర్

గుండాల, సెప్టెంబర్ 28: ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ సీఈవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత వల్ల జరిగే లాభాలను వివరించారు. ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయితీ సెక్రేటర్ శ్యాంసుందర్ రెడ్డి, ఏపీవో రవితేజ, పంచాయతీ సిబ్బంది నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఇన్‌చార్జ్ జిల్లా ఇంటర్ విద్యాధికారిణి సులోచనరాణి

మాట్లాడుతున్న సులోచనరాణి

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 28: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా ఇన్‌చార్జ్ ఇంటర్ విద్యాధికారిణి సులోచనరాణి అన్నారు. శనివారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. విద్యార్థులు పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు సమకూర్చే బాధ్యత తీసుకుంటానన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, టీజీవో అధ్యక్షుడు వెంకటపుల్లయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం అధ్యక్షుడు శేషుబాబు, కార్యదర్శి శంకర్, జీజేఎల్‌ఏ జిల్లా అధ్యక్షుడు ఖుర్షీద్ అహ్మద్, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టాలెంట్ క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

మాట్లాడుతున్న నిర్వాహకులు హరికృష్ణ

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 28: మండల కేంద్రమైన లక్ష్మీనగరం ములకపాడు వైద్యశాల సమీపంలో ఏర్పాటు చేసిన క్రీడామైదానంలో 14 రోజుల పాటు జరిగే టాలెంట్ క్రికెట్ టోర్నమెంట్‌కు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. శనివారం నిర్వాహకులు హరికృష్ణ మాట్లాడుతూ.. దుమ్ముగూడెం, భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, అక్టోబర్ 1 నుంచి టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారు. టోర్నమెంట్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. సమావేశంలో రేసు శ్రీను, రాము, సుమన్, రఘు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 28: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితాను ఎంపీడీవో పి.ప్రవీణ్ కుమార్ శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించారు. ఎంపీవో ప్రసాదరావు, ఈవో కోటపర్తి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 28: మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో శనివారం ఓటర్ల తుది జాబితాను కార్యదర్శులు ప్రదర్శించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో షబ్నా ప్రదర్శించారు. మండలంలో మొత్తం 16,627 మంది ఓటర్లు (పురుషులు-8,246; మహిళలు-8,381) ఉన్నారని తెలిపారు.

రేబిస్ వ్యాధిపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 28: కుక్కల దాడిలో గాయపడిన వారు రేబిస్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ ఏడీ డాక్టర్ ప్రదీప్‌కుమార్ కోరారు. రేబిస్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక వెటర్నరీ వైద్యశాలలో కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేశారు. రేబిస్ వ్యాధిపై స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. కుక్క కరిచిన వెంటనే చికిత్స తీసుకోవాలన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ స్వప్న, సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, వైద్య సిబ్బంది అశోక్, భవాని, నాగేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎల్ ఈడీ టీవీ

టేకులపల్లి, సెప్టెంబర్ 28: మండలంలోని రాంపురం తండా పాఠశాలకు ఎల్ఈడీ టీవీ, స్టీల్ ప్లేట్లు, గ్లాసులను సులానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భూక్యా మంజీలాల్ శనివారం ఎంఈవో జగన్ ద్వారా బహూకరించారు. ఆయనను ఎంఈవో అభినందించారు.

కూల్చేశారు సరే.. కట్టేదెప్పుడు!

- నిధులున్నా.. నిర్మాణం మరిచారు.
- నిలిచిన మన ఊరు-మన బడి పనులు

కురుస్తున్న పాఠశాల స్లాబ్‌ను చూపిస్తున్న ఉపాధ్యాయుడు

ఆరు బయటే వంట చేస్తున్న సిబ్బంది

స్లాబ్‌కు విద్యుత్ కనెక్షన్ ఉన్న ప్యాను

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 28: నిధులొచ్చాయని పాఠశాల గదులను కూల్చేశారు.. అధికారులు, నిర్లక్ష్యంతో నిర్మాణాన్ని మాత్రం పట్టించుకోవట్లేదు.. మండలంలోని మర్కోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు సుమారు 90 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల పైకప్పు ఊడిపోయి శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ పాఠాలు కొనసాగించాల్సిన పరిస్థితి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కురసిన వర్షాలకు పాఠశాలలోని అన్ని గదులకు వర్షం నీరు ఇంకి గోడలన్నీ తడిగా మారాయి. గదిలో ఓ మూలకు విద్యార్థులను కూర్చోబెట్టుకొని వారికి పాఠాలు బోధిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో 'మన ఊరు-మన బడి' కింద రూ.53 లక్షలతో భవనం, ఉపాధి హామీ పథకం ద్వారా రూ.31లక్షలతో మరుగుదొడ్లు, వంటగది, ప్రహారీ నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పిల్లర్ల వద్దనే పనులు నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 'మన ఊరు-మన బడి' పనులను పట్టించుకోకుండా.. అమ్మ ఆదర్శ పాఠాశాల పేరుతో మాళిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడంతో పాఠశాలను అధికారులు సైతం మరచిపోయారు. 2022 డిసెంబర్‌లో పాత భవనం 7 గదులను కూల్చారు. 2023 సెప్టెంబర్‌లో గదుల నిర్మాణం కోసం పూనాదులు తీసి పిల్లర్లు వేసి వదిలేయడంతో పనులు నిలిచాయి. నాటి నుంచి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పాఠశాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉన్న నాలుకకు మందు వేస్తే కొండ నాలుక ఊడినట్టు.. ఉంది పాఠశాల పరిస్థితి.

గ్రామస్తుల ఆగ్రహం..

పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాఠశాలల పనులపై దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పనుల్లో నిర్లక్ష్యం.. బిల్లుల్లో జాప్యం, ఏఈ సురేష్

పాఠశాల పనుల్లో కాంట్రక్టర్ నిర్లక్ష్యంగా పనులు చేస్తూ నిర్ణిత సమయంలో పనులు చేయకపోవడంతో బిల్లుల్లో జాప్యం జరిగింది. ఎన్నికల కోడ్ రావడంతో 10 నెలలుగా పనులు జరుగలేదు. కొత్త ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠాశాల మీద దృష్టి పెట్టాయి. ఈ పాఠాశాల పనులను కూడా అమ్మ అదర్శ పాఠాశాలలో కొనసాగించాలని పై అధికారులకు నివేదిక పంపించాం.

కాంగ్రెస్‌లో కుమ్ములాట

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు చేదు అనుభవం
- తమను పట్టించుకోవడం లేదన్న నాయకులు..
- ఇలాగైతే ముమ్ముందు కష్టమేనని హెచ్చరిక
- రసాభాసగా మారిన కాంగ్రెస్ సమావేశం

ఘర్షణ పడుతున్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 28: కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు చేదు అనుభవం ఎదురైంది. తమను పట్టించుకోవడం లేదంటూ ఒక వర్గం నాయకులు నేరుగా ఆయన ఎదుటనే కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. 'ఇలాగైతే ముమ్ముందు కష్టమే''నని హెచ్చరించారు. స్థానిక శ్రీ సత్య సాయి కల్యాణ మండపంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ముందుగా, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడారు. ఆ తర్వాత, నాయకులు మాట్లాడాలని కోరారు. దీంతో ఒక్కసారిగా అసమ్మతి వర్గం భగ్గుమంది. ''మండలంలో ఎమ్మెల్యే పర్యటన సమాచారం మాకు తెలియడం లేదు. ఎప్పటికో తెలుసుకుని వచ్చేసరికి (ఎమ్మెల్యే) వెళ్లిపోతున్నారు'' అని ఆసుపాక, అనంతారం గ్రామాలకు చెందిన నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ''మీతోపాటు కాంగ్రెస్‌లోకి వచ్చిన వర్గాన్నే ప్రోత్సాహిస్తున్నారు'' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ''పార్టీలోకి వచ్చిన ఒక వర్గం వారు.. పాత కాంగ్రెస్ క్యాడర్‌ను కనీసంగా కూడా పట్టించుకోవడం లేదు. పైగా, భౌతిక దాడులకు దిగుతున్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్నారు'' అని ఆరోపించారు. ఈ దశలో ఎమ్మెల్యే జారే కలగజేసుకుని, ''ఇక్కడి సమస్యలు నా దృష్టికి రావడం లేదు. జిల్లాలోని ముగ్గురు మంత్రుల తర్వాతనే నాకు సమాచారం వస్తున్నది'' అని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి కూడా అసమ్మతి నాయకులు బదులిచ్చారు. ''మీరు మమ్మల్ని పట్టించుకోవడం లేదు. అందుకే నేరుగా మంత్రుల వద్దకు వెళ్లాల్సి వస్తున్నది'' అని, పాత కాంగ్రెస్ నేతలు స్పష్టంగా చెప్పారు. గుమ్మడవల్లి, అనంతారం, ఆసుపాక గ్రామాల్లో దాడులు, కేసులను వివరించారు. ఈ క్రమంలో, రెండు వర్గాలకు చెందిన నాయకులు పరస్పరం వాగ్వివాదానికి దిగారు. వారిని సముదాయించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించలేదు. రెండు వర్గాల నాయకుల పరస్పర వాగ్వివాదంతో గందరగోళం నెలకొనడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. చివరికి, పోలీసులు వచ్చి, రెండు వర్గాల నాయకులను పక్కకు తీసుకెళ్లారు. నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, జేష్ట్య సత్యనారాయణ చౌదరి, కొప్పుల శ్రీను, దాసరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భారీగా పటాకుల నిల్వల పట్టివేత

గోడౌన్ వద్ద నిల్వలను స్వాధీనం చేసుకుంటున్న సీఐ సంజీవరావు

భద్రాచలం, సెప్టెంబరు 28: భద్రాచలం పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో గోడౌన్‌లో భారీగా నిల్వ ఉంచిన పటాకుల నిల్వలను భద్రాచలం సీఐ సంజీవరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా గోడౌన్‌లో పటాకులు నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించలేదు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

జూలూరుపాడు, సెప్టెంబర్ 28: ఓ వ్యక్తి కుటుంబానికి అతని మిత్రులు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని సాయిరాం తండాకు చెందిన బానోత్ నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నరసింహారావుతో కలిసి 1998-99 సంవత్సరంలో పదోతరగతి చదివిన మిత్రులంతా కలిసి రూ.38వేలు జమ చేశారు. ఈ మొత్తాన్ని, శనివారం దశ దిన కర్మ రోజున ఆ కుటుంబానికి అందజేశారు. కొలిపాక సురేష్, పెండ్యాల నరేష్, పోలూరి నరేష్, ఏదులాపురం నరసింహారావు, హలావత్ నరసింహారావు, మాదినేని సతీష్, లక్ష్మీప్రసన్న, విజేత, మహాలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
I, Bommarthi Karunakar S/o. Seetha Ramulu, R/o. 4-40/1, Balapeta, Ballepalli, Khammam Urban, KHAMMAM Dt. I have changed my Daughter name from BOMMARTHI JEEVANI (old name) to BOMMARTHI BHAVITHA SRI (New name) for all purposes for all future purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

వైద్యశాల సందర్శన

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 28: స్థానిక ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ శనివారం సందర్శించారు. గదులను పరిశీలించారు. వైద్య సేవలు, రోగ నిరోధక టీకాల పంపిణీ వివరాలను వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నుంచి తెలుసుకున్నారు.

న్యాయం చేయాలని నిర్వాసితుల వినతి

టేకులపల్లి, సెప్టెంబర్ 28: మండలంలోని జాతీయ రహదారి విస్తరణ నిర్వాసితులు తహసీల్దార్ నాగభవానిని శనివారం కలిశారు. నష్ట పరిహారం విషయంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు.

పాఠశాలల సందర్శన

అశ్వారావుపేట, సెప్టెంబర్ 28: మండలంలోని కొత్తూరు, బచ్చువారిగూడెం, గుమ్మడపల్లి పాఠశాలలను ఎంఈవో పి.ప్రసాదరావు శనివారం సందర్శించారు. విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు. రికార్డులను, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 28: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమస్యలను అధికారులు పరిష్కరించాలని సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి కోరారు. వారు శుక్రవారం ఇక్కడి సిబ్బందిని కలిసి సమస్యలను తెలుసుకున్నారు.

కొబ్బరి వృక్ష మిత్రలకు ముగిసిన శిక్షణ

అశ్వారావుపేట, సెప్టెంబర్ 28: స్థానిక వ్యవసాయ కళాశాలలో కొబ్బరి వృక్ష మిత్రలకు కొన్ని రోజులుగా సాగుతున్న నైపుణ్య శిక్షణ శనివారంతో ముగిసింది. కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కుమార్ వేల్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్‌పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సీడ్ బాల్స్

దమ్మపేట, సెప్టెంబర్ 29: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు దారా మల్లికార్జునరావు ఆధ్వర్యంలో బాధ్యులు శనివారం వివిధ ప్రదేశాల్లో సీడ్ బాల్స్ వేశారు. అత్తులూరి పురుషోత్తమరావు, చీమకుర్తి దుర్గాప్రసాద్, జంగాల రాము, పరిటాల నాగచక్రధరరావు, సేగు శ్రీనివాసరావు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఇన్సెంటివ్ ఇవ్వాలి

పాల్వంచ, సెప్టెంబర్ 28: జెన్‌కో ఉద్యోగులు, కార్మికులు, ఆర్టీజన్ సిబ్బందికి దసరా ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరుతూ డైరెక్టర్ డి.రాధాకృష్ణకు శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్-1535 రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి

మాట్లాడుతున్న ఐఏఎస్ఎఫ్ నాయకులు

అశ్వాపురం, సెప్టెంబర్ 28: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల పరిషత్ హైస్కూల్‌లో శనివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కనపల్లి నాగేంద్రబాబు, రామ్, రాజు, కుమార్, సంకీర్తన, సంధ్య, స్వాతి పాల్గొన్నారు.

భరత్‌సింగ్‌కు నివాళి

పాల్వంచ, సెప్టెంబర్ 28: స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక చండ్ర రాజేశ్వరరావు భవన్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, వి. పద్మజ, గుండాల నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

కేవోసీ భూనిర్వాసితులకు ఉపాధి చూపాలి

టేకులపల్లి, సెప్టెంబర్ 28: సింగరేణి కేవోసీ భూనిర్వాసితులకు ఉపాధి చూపాలని యాజమాన్యాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ కోరారు. మండలంలోని కిష్టారం, అందుగులగూడెం గ్రామాల్లో శనివారం భూనిర్వాసితులతో సమావేశమయ్యారు.

సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన శిక్షణ

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 28: సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై ఈ నెల 23న ప్రారంభమైన శిక్షణాతరగతులు శనివారం ముగిశాయి. కార్పొరేట్‌లోని ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం (సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

చుంచుపల్లి ఎంఈవోగా బాలాజీ

చుంచుపల్లి, సెప్టెంబర్ 28: ఎంఈవోగా రుద్రంపూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బాలాజీ నియమితులయ్యారు. ఆయనను కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులు, మిత్రులు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అశ్వారావుపేట, సెప్టెంబర్ 28: మండలంలోని అనంతారం గ్రామ సమీపంలోగల వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఎస్సై యయాతి రాజు శనివారం పట్టుకుని సీజ్ చేశారు. వాటి యాజమానులైన ప్రవీణ్, రమేష్‌తో పాటు డ్రైవర్లు శివ, వీరబాబు, విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, సెప్టెంబర్ 28: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు.

లోక్ అదాలత్‌లో 900 కేసులు పరిష్కారం

లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జి, న్యాయవాదులు

భద్రాచలం, సెప్టెంబర్ 28: భద్రాచలం జ్యూడిషీయల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో 900 కేసులు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్‌లో ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.చైతన్య, సీఐ సీహెచ్.సంజీవరావు, లోక్ అదాలత్ మెంబర్ మల్లేష్, ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు, న్యాయవాదులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఆళ్లపల్లి ఎస్సై రతీష్, సిబ్బంది

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 28: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న జాకారం ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమూద్ పాషాను ఎస్సై రతీష్ శనివారం శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకట్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీను, రాజేశ్వరరావు, చంద్రశేఖర్, ఉపేందర్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంఈవోకి సన్మానం

బదిలీపై వెళ్లిన ఎంఈవో కృష్ణయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 28: మండల పరిధిలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం బదిలీపై వెళ్లిన ఎంఈవో పి.కృష్ణయ్యను శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు, జోగ రాంబాబు, హతీరామ్, నరేష్, మోహన్, రమేష్, బాబులాల్, రామకృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 28: మండలంలోని శ్రీరంగాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చందూలాల్‌ను సస్పెండ్ చేస్తూ డీఈవో శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉపాధ్యాయుడు చందూలాల్ పాఠశాల బోధనా సమయంలో సెల్‌ఫోన్‌లో వీడియోలు వీక్షిస్తూ విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన విద్యాశాఖాధికారులు చందూలాల్‌పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 28: భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరం ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీవో వెంకట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అక్టోబర్ 17న మహాజన సభ

అశ్వాపురం, సెప్టెంబర్ 29: ఈ నెల 26న గురువారం నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో నిర్వహించిన మహాజన సభకు కోరం పూర్తి కానందున తిరిగి అక్టోబర్ 17న నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. సంఘ సీఈవో వెంకట్, పాలకవర్గ సభ్యులు తునికేసి సుధాకర్‌రెడ్డి, కోడి వెంకన్న, నర్సింహారావు, నరసింహ, నాగమణి పాల్గొన్నారు.

28బీసీఎం05,06: పట్టుబడిన నిందితులతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు

గంజాయి పట్టివేత

భద్రాచలం, సెప్టెంబర్ 28: ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో మణుగూరు, భద్రాచలం, పాల్వంచ స్టేషన్ పరిధిల్లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి తరలిస్తున్న 14 మందిపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 43.18 కిలోల గంజాయిని, ఏడు ద్విచక్రవాహనాలు, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో భద్రాచలం సీఐ రహీమున్నీసాబేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు, హెడ్ కానిస్టేబుల్ అలీం, కానిస్టేబుళ్లు వీరబాబు, రాకేష్, కిరణ్ ప